


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, మార్చి 1, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

నేటి నుంచి 9 వరకుపెండింగ్ దరఖాస్తుల పరిష్కారం

ప్రతి మండలానికి ప్రత్యేక బృందాలు

తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్లకు అధికారాల బదిలీ

మార్గదర్శకాలు జారీచేసిన సీసీఎల్ఏ నవీన్‌మిత్తల్

ధరణిలో లక్షల ఎకరాలు మాయం..!

ఆ పోర్టల్‌ను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తాం

ధరణిపై శ్వేతపత్రం విడుదల చేస్తాం: పొంగులేటి

.. వివరాలు 2లో

# తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

### టీచర్ పోస్టులకు 4 నుంచి దరఖాస్తులు.. ఏప్రిల్ 2వరకు గడువు

గతంలోనే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ చేయనక్కర్లేదు

రాష్ట్రవ్యాప్తంగా 11 కేంద్రాల్లో పరీక్షలు.. త్వరలో తేదీల ఖరారు

11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను స్వయంగా విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టీచర్ పోస్టులకు.. మార్చి 4 నుంచి దరఖాస్తులు!.. ఏప్రిల్ 2వ తేదీ దాకా గడువు




మెగా డిస్సీకి నోటిఫికేషన్ వచ్చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం స్వయంగా సీఎం రేవంత్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. గత ప్రభుత్వం 5,089 ఖాళీలతో విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రేవంత్ సర్కారు రద్దు చేసి, అదనపు పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 29 : తాజాగా విడుదలైన నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం.. గతంలో టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవక్కర్లేదు. మునుపు దరఖాస్తు చేసుకోలేని అభ్యర్థులు

మిగతా 2 లో



## దమ్ముంటే రాండి..

### మల్కాజిగిరిలో తేల్చుకుందా

దమ్ముంటే సీఎం, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిరా..

నేనూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వస్తా

మల్కాజిగిరిలో ఎవరేంటో చూద్దాం

మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏది రాజకీయ ప్రేరేపిత నివేదిక

మా హరీశ్ చెప్పినట్లు మీకు చేతకాకుంటే దిగిపోండి

మేడిగడ్డకు పరిష్కారం చూపుతాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 29 : 'లోక్‌సభ ఎన్నికల్లో నీ సిటింగ్ సీటులోనే తేల్చుకుందాం. రేవంత్! నీకు దమ్ముంటే సీఎం పదవికి, కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిరా. నేనూ సిరిసిల్ల ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేసి వస్తా. మల్కాజిగిరి లోక్‌సభ స్థానంలో పోటీ చేద్దాం. ఎవరి సత్తా ఏంటో చూద్దాం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. దమ్ముంటే

మిగతా 2 లో



## టిఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఎండీ సజ్జనార్

హైదరాబాద్, ఫిబ్రవరి 29 : తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తార్నాకలో నర్సింగ్ కళాశాల నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇక్కడ పలు ఉద్యోగాల భర్తీకి

మిగతా 2 లో

## బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

బీజేపీలో చేరిన నాగర్‌కర్నూల్ ఎంపి రాములు

కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ నేతలు

తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందన్న లక్ష్మణ్




.. వివరాలు 2లో

## సంపద సృష్టికర్తలు పారిశ్రామికవేత్తలే

సింగపూర్ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం

అవసరమైన భూమి, వనరులున్నాయి: భట్టి విక్రమార్క

ఉప ముఖ్యమంత్రితో సింగపూర్ కౌన్సిల్ జనరల్ బృందం భేటీ



హైదరాబాద్, ఫిబ్రవరి 29 : పారిశ్రామికవేత్తలే సంపద సృష్టికర్తలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్తు శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి సింగపూర్ నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సింగపూర్ కౌన్సిల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ బృందం గురువారం సచివాలయంలో భట్టి విక్రమార్కతో భేటీ అయింది. రాష్ట్రంలో

మిగతా 2 లో



## వైసీపీలో చేరిన ఐఏఎస్ అధికారి ఇంతియాజ్


జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన ఇంతియాజ్

పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన జగన్

కర్నూలు అసెంబ్లీ టికెట్ ఇచ్చే అవకాశం

## శరత్‌ను వెంటనే విడుదల చేయాలి: చంద్రబాబు

మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ అరెస్ట్ పై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. ఎన్నికల వేళ జగన్ కక్ష సాధింపు చర్యలు తీవ్రమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంతో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని టీడీపీ నాయకులను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగమే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అక్రమ అరెస్టు అని చంద్రబాబు వివరించారు. శరత్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. శరత్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీఎస్డీఆర్ఐ ద్వారా అక్రమ కేసులు పెట్టి టీడీపీ నేతలను టార్గెట్ చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. ఏపీఎస్డీఆర్ఐ ఎందుకు ఏర్పడింది, దాని అసలు లక్ష్యాలు ఏమిటి, మూడేళ్లుగా వాళ్లు పెట్టిన కేసులెన్ని, ఎవరెవరిపై కేసులు పెట్టారు? అనే వివరాలను ప్రభుత్వం బయటపెట్టగలదా? అని చంద్రబాబు సవాల్ చేశారు. టీడీపీ నేతలను వేధించడానికి సీఐడీని తన జేబు సంస్థగా మార్చుకున్నట్టే... ఇప్పుడు ఏపీఎస్డీఆర్ఐ ద్వారా కూడా రాజకీయ కక్షలను తీర్చుకుంటోందని విమర్శించారు. ఎన్నికల ముంగిట పార్టీ అభ్యర్థులను బలహీన పరిచేందుకే ఈ కుట్రలు అని మండిపడ్డారు. ఏపీఎస్డీఆర్ఐ బెదిరింపులు, వేధింపులు తట్టుకోలేక వివిధ వర్గాల వ్యాపారులు కోర్టుకు వెళ్లింది వాస్తవం కాదా? అని చంద్రబాబు నిలదీశారు. 40 రోజుల్లో ఇంటికి పోయే వైసీపీ ప్రభుత్వానికి అనుబంధ విభాగం సభ్యులుగా పనిచేసే అధికారులు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.





## ఈ జీడీపీ డేటా చూస్తే భారత్ ఆర్థిక వ్యవస్థ సత్తా ఏమిటో అర్థమవుతుంది: ప్రధాని మోదీ

మూడో త్రైమాసికంలో దేశ జాతీయ స్థూల ఉత్పాదకత (జీడీపీ) రేటు 8.4 శాతంగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో భారత్ జీడీపీ 4.3 శాతం మాత్రమే. అప్పటి వృద్ధి రేటును అనుసరించి భారత్ 2024 నాటికి 6.6 శాతం జీడీపీ నమోదు చేస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. ఇప్పుడా అంచనాలను మించి దేశ జీడీపీ 8.4 శాతంగా నమోదైంది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ సత్తా ఏమిటో ఈ జీడీపీ డేటా చూస్తేనే అర్థమవుతుందని మోదీ స్పష్టం చేశారు. ఆ గణాంకాలు భారత ఆర్థిక శక్తిసామర్థ్యాలను చాటుతున్నాయని వివరించారు.



## ఇబ్రహీంపట్నం ఛాంపియన్స్ విజయం

చౌటుప్పల్, వార్త మిర్రర్ : ఇబ్రహీంపట్నం ఛాంపియన్స్, చేర్యాల జట్ల మధ్య భువనగిరి పార్లమెంట్ లీగ్ – 2 లో ఇబ్రహీంపట్నం ఛాంపియన్ విజయం సాధించింది. టోర్నీ ఆర్గనైజర్ ఉప్పళ్ల నాగరాజు టిఆర్ఎస్ సీనియర్ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు మునగాల గోవర్ధన్ రెడ్డి, నల్లబోతు సురేష్ యాదవ్, చౌటుప్పల్ యూత్ అధ్యక్షుడు నరసింహా, సీనియర్ రిపోర్టర్ సతీష్ పాల్గొన్నారు.





## లలితాంబిక విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 29 రాయికల్ పట్టణంలోని శ్రీ లలితాంబిక విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,రాయికల్ మండల అధ్యక్షులు అన్నవనేని వేణు, బోడుగం శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బన్న సంజీవ్, తోపారపు ఆశన్న, మంగళారపు లక్ష్మీనారాయణ,గంగాధర్, సింగాని సతీష్, అజయ్ మరియు నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు రాయికల్ పట్టణం లో లలిత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దర్శనం చేసుకున్న జెడ్పిటిసి జాదవ్ అశ్విని . ఈ సందర్భంగా వారు ఆలయ నిర్మాణానికి అర్థిక సహాయం అందచేసి ,ఆలయ నిర్మాణం లో ఇంకా కూడా సహాయం చేస్తాము అని తెలియ చేసారు.వెంటా కౌన్సెలర్ కాంతారావు,ఆలయ చైర్మన్ గంగాధర్, కార్యవర్గం ఉన్నారు.



## సూర్యకాంతుల మధ్య....పచ్చని పంటపొలాల్లో...!

కల్లూరు, ఫిబ్రవరి 29 వార్త మిర్రర్ : ఎప్పుడూ ప్రజా క్షేత్రంలో బిజీబిజీగా ఉండే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కల్లూరు మండలంలోని నారాయణపురం వ్యవసాయక్షేత్రంలో గురువారం ఉదయం కాసేపు సేదతీరారు. తన వ్యవసాయక్షేత్ర ప్రాంతంలో కలియతిరుగుతూ వరి, మిరప, మామిడి పంటలను పరిశీలించారు. సూర్యకాంతుల మధ్య పచ్చని పంటపొలాల్లో తిరుగుతూ ఉత్సాహంగా గడిపారు.

## ధరణి భూ బాధితులకు సీఎం గుడ్ న్యూస్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధరణి బాధితులకు గుడ్ న్యూస్ చెప్పింది.పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేయడానికి గడువును నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రెవెన్యూ అధికారులందరు దరఖాస్తు లను నిర్ణీత గడువులోగా క్లియర్ చేయాలనీ సూచించింది.టైం లైన్ ప్రకారం తహసీల్దార్ 7రోజులు ఆర్ డి ఓ 3రోజులు,అదనపు కలెక్టర్ కలెక్టర్ 7రోజుల్లో పరిష్కరించాలని కోరింది.





## మొరిపిరాల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొరిపిరాల గ్రామంలో గురువారం రోజున పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పాల్గొన్న అనంతరం ఉపాధి హామీ పథకంలోని పనులైన గ్రామ నర్సరీని మరియు ఉపాధి హామీ కూలీలు పని చేసే ప్రదేశానికి వెళ్లి పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీలా సమస్యలను విని వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. కనీసం 272రూపాయల కూలీ పొందేలా కొలతలు పొంది పని చేయాలని ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న కుటుంబం 100 పని రోజులు పూర్తిచేయాలని అందుకు కూలీలు కూడా అధికారులకు సహకారాన్ని అందిచాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండీ నీరంజన్ వలీ, ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఆంబోజు శేఖర్, టిఏ జె యాదిరెడ్డి, ఏఫ్ఏ కొంతం గోపిరెడ్డీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులలో అందరి మన్ననలు పొందిన ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి ఆత్మీయ వీడ్కోలు సన్మానంలో ఎంపిపి, అధికారులు

మిర్యాలగూడ ఫిబ్రవరి 29:– (వార్త మిర్రర్) : ఉద్యోగ రీత్యా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామాలలో పకడ్బందీగా అమలు చేస్తూ అందరి మన్ననలు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పొందారని మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యాలయ సిబ్బంది పంచాయతీరాజ్ సెక్రటరీలు ఎన్ఆర్జిఇఎస్ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవ కార్యక్రమం ఎంపీడీఓ ఎం.శేషగిరి శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సరళ హనుమంతరెడ్డి మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధిలో మిర్యాలగూడ మండలం ముందంజలో ఉండే విధంగా జ్యోతిలక్ష్మి పని చేశారన్నారు. పంచాయతీ రాజ్ ఎఈ చిల్లంచర్ల ఆదినారాయణ మాట్లాడుతూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సమీక్షా సమావేశాలు నిర్వహించడం తోపాటు పనులు పూర్తయ్యే విధంగా చొరవ తీసుకున్నారని తెలిపారు. ఎంఇఓ మాలోతు బాలాజీనాయక్ మాట్లాడుతూ మండలంలో పాఠశాలల అభివృద్ధికి సహకారం అందించారన్నారు. ఎంపీడీఓ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అన్ని గ్రామాలలో అమలు చేస్తూ మండల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేసే విధంగా కృషి చేస్తానన్నారు. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్, అడవిదేవులపల్లి ఇన్చార్జ్ ఎంపీడీఓ కర్ణాకర్ రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను మండలంలో పూర్తి చేసేందుకు కృషి చేశారన్నారు. శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీకి జిల్లా రాష్ట్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుతో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందడంలో ఎంపీడీఓ %శ్రీ%జ్యోతిలక్ష్మి కృషి ఎంతో గానో ఉందని పలువురు అధికారులు, సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. అనంతరం శాలువాలు, పూలమాలలు, బోకేలు, మెమొంటోలను అందజేసి ఘనంగా ఎంపిడిఓ జ్యోతిలక్ష్మిని సన్మానించారు. సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి.అస్లాం, జంగా లక్ష్మణ్ యాదవ్, బొంగరాల మట్టయ్య, మందా సైదులు, రాంప్రసాద్ సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం రోజున పలుచోట్ల పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## చర్లపల్లి లో రూ:26 లక్షలతో యుజిడి పనులు

కాప్రా వార్త మిర్రర్ ఫిబ్రవరి29:చర్లపల్లి డివిజన్ లోని పలు కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శంకుస్థాపన చేశారు. విద్యా మారుతి కాలనీలో 14 లక్షల రూపాయలతో 337 మీటర్ల పొడవుతో యుజిడి పనులు,వి ఆర్ కాలనీలో 12 లక్షల రూపాయలతో 30 మీటర్ల పొడవుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కాలనీలలో అనేక కుటుంబాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక చాలా ఇబ్బందులు పడేవారని వారి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను రానున్న15 రోజులలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.చర్లపల్లి డివిజన్లోని కాలనీవాసులకు అన్నివేళలో అండగా ఉంటానని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్య మారుతి కాలనీ ప్రెసిడెంట్ ముస్కు నర్సిరెడ్డి,వి. ఆర్ కాలనీ ప్రెసిడెంట్ శంకరయ్య,మల్లేష్ డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి,యాదగిరి,కె వి ఎల్ ఎన్ రావు,బొడిగె ప్రభు గౌడ్,బత్తుల శ్రీకాంత్ యాదవ్,వెంకటేష్ గౌడ్,పాండు ముదిరాజ్, ముత్యాలు,నజీర్,వెంకట్రెడ్డి,ముస్తాక్,ఈరాలాల్ నాయక్, కృష్ణ, శ్రీను,విజయ తదితరులు పాల్గొన్నారు.




## మహిళల రక్షణకై షీ టీం

మందమర్రి ఫిబ్రవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి : మహిళ రక్షణకు, వారి భద్రతకే షీ టీంలు పని చేస్తుందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు.మహిళలు, విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, ప్రతీ మహిళా, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం నిర్వహణ ఇంచార్జ్ ఎస్ఐ హేమ,హాస్టల్ ఇంచార్జ్ హెచ్ డబ్ల్యూ ఓ సంధ్యారాణి, చీఫ్ లీగల్ అడ్వైజర్ ఎండి సందాని,చీఫ్ లీగల్ అసిస్టెంట్ సబ్బని సదయ్య,బ్లూ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా చిలువేరు వారి పెళ్లి సందడి నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామస్తులు

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 29( వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిలువేరు సాలయ్య – రేణుక దంపతుల ప్రథమ పుత్రిక మను శ్రీ ( ప్రసన్న)– అనిల్ దంపతుల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు– ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో గుత్త రవీందర్ రెడ్డి, ప్రజా జ్యోతి రిపోర్టర్ చిలువేరు వీరేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, చిలువేరు రాములు, యాదయ్య, బాలగోని బాలరాజు, చిలువేరు శీను, శ్రీనివాస్, చిలువేరు లింగస్వామి, శెట్టి కోటప్ప, తదితరులు పాల్గొన్నారు.



## షాబాద్ గ్రామ కాంగ్రెస్ మహిళ కమిటీ ఎన్నిక

షాబాద్: ఫిబ్రవరి 29: (వార్త మిర్రర్ న్యూస్): రానున్న చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం షాబాద్ మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. షాబాద్ గ్రామ మహిళ అధ్యక్షురాలిగా భాగ్యమ్మ, ఉపాధ్యక్షురాలుగా కవిత లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రమాదేవి, కార్యదర్శిగా సుగుణ, సహాయ కార్యదర్శిగా లలితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కేశవ గూడెం గ్రామ మహిళ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షురాలిగా భవాని బాలమణి, ఉపాధ్యక్షురాలు భారతమ్మ, ప్రధాన కార్యదర్శిగా సరస్వతి, కార్యదర్శిగా నందిని, రత్నమ్మ, సహాయ కార్యదర్శిగా బుచ్చమ్మ, అమృత, జయమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జ్యోతి బీమ్ భరత్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ అనిత రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు అశ్విని పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవెయ్యాలి: వికారాబాద్ జెడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి



మొయినాబాద్: ఫిబ్రవరి 29: (వార్త మిర్రర్ న్యూస్): రానున్న పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్.. సునీత మహేందర్రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత అనే తేడా లేకుండా కార్యకర్తలను, నాయకులను కలుపుకుంటూ ముందుకు పోవాలని సూచించారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన మాసంపల్లి హరికృష్ణ



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లికి గ్రామానికి చెందిన మాసంపల్లి హరికృష్ణ ఇటీవల వెలువడిన గురుకుల ఫలితాల్లో డిగ్రీ లెక్చరర్ పీజీటీ మ్యాథమెటిక్స్ విభాగంలోరాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు.నిరుపేద కుటుంబానికి చెందిన హరికృష్ణ హైదరాబాద్ సెంట్రల్,యునివర్సిటీలో ఎంఎస్సీ, ఉస్మానియా యూనివర్సిటీలో బి ఈ డి చదివారు.డి ఎల్ ఉద్యోగ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 1%ర్% ర్యాంక్ సాధించడం జరిగింది.స్టేట్ ఫస్ట్ రాంక్ సాధించిన మాసంపల్లి హరికృష్ణకి తన సొంత గ్రామమైన తుర్కపల్లి గ్రామ ప్రజలు బంధుమిత్రులు స్నేహితులు,ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## వివాహిత మహిళా అదృశ్యం....



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన బుధవారం రోజున జరిగింది. వివరాల్లోకెళ్తే ఫిబ్రవరి 23వ తేదీన సూర్యాపేటలోని తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి 28 తేదీన తన స్వగ్రామానికి వెళు తున్నాను అని చెప్పి తన సొంత గ్రామానికి బయలుదేరింది కానీ తన ఇంటికి చేరుకోకపోవడంతో ఆమె యొక్క తండ్రి తన కూతురు మనిషా వయసు 20 సంవత్సరాలు ఇంట్లో కనిపించడం లేదని తెలుసుకొని అతను ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో ఇరుగు పొరుగు వారితో వెతికారు,అతని బంధువుల వద్ద విచారణ జరిపాడు కానీ ఫలితం లేకపోయింది. బుధవారం రోజున పోలీస్ స్టేషన్కు వచ్చి తన కుమార్తె కనిపించడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై డి మహేందర్ లాల్ తెలిపారు.

# విద్య ఆయుధం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోగలం

## ఏఐఎస్బి ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ అభినందనీయం: డిఎస్పీ రాజశేఖర్రాజు



మిర్యాలగూడ, 29:-(వార్తమిర్రర్) : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్బి) పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తరపున ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి పరంగి రాము ఆధ్వర్యంలో ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ ఫైనల్ రౌండ్ పరీక్ష మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న పదవ తరగతి విద్యార్థులు 1800 మంది రాశారు. వారిలో మెరిట్ 1,2 వచ్చిన 30 స్కూళ్లకు సంబంధించినటువంటి విద్యార్థులకు స్థానిక గ్రంథాలయంలో ఫైనల్ రౌండ్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ప్రశ్నపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఒత్తిడికి లోను కాకుండా చదువుపైన ఆత్మవిశ్వాసంతో కష్టంగా కాకుండా ఇష్టంగా చదివే విధంగా దృష్టి పెట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో చదువుతూ నిత్యం సాధన చేయడం ద్వారా అమితమైన శిఖరాలకు చేరుకోవడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకొని ఉత్తీర్ణులై భవిష్యత్తులో మంచి పొజిషన్లకు రావాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్బి రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్, లైబ్రరీ పర్యవేక్షకులు ఎల్ఎన్ రెడ్డి, ఏఐఎస్బి జిల్లా నాయకులు. మారోజు వినయ్, ఉబ్బపల్లి మురళి, మహిళ విభాగం నాయకులు. టింగీకర్ పద్మ, టియుసిసి జిల్లా కన్వీనర్. ఎండి జలీల్, బిసి సంఘం జిల్లా నాయకులు చేగొండి మురళి యాదవ్, రామాచారి, సురేష్, సంద్ర నాగరాజు, వి.మధుసూదన్రెడ్డి, బచ్చులకూరి రామకృష్ణ, బండ చైతన్య, అనంతుల శ్రీను, ఆర్.చైతన్య, కే.వెంకటేష్ పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క





ములుగు, ఫిబ్రవరి 29, వార్త మిర్రర్ సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 285 జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సంత్ సేవాలాల్ జయంతి పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ 18 వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన పరమపదించి దాదాపు రెండు వందల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్ధాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా లో సేవాలాల్ మహరాజ్ భవన నిర్మాణం కోసం గతంలో కేటాయించిన స్థల పరిశీలన చేసి 15 రోజులలో శంకుస్థాపన చేయించుట కు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. భాష వేషము కట్టుబొట్టు మన యొక్క సాంప్రదాయాలు మన యొక్క పద్ధతులు కూడా కాపాడుకుంటేనే మనం పలానా ట్రైబల్ ఒక లంబాడి గా గుర్తిపు ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మననుండే మారాలని, దానికోసం వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. సేవాలాల్ మహరాజ్ చెప్పిన విధంగా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. మాజీ ఎంపి సీతారం నాయక్ మాట్లాడుతూ, చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకొవాలన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివృద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలని, సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని, గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. మాజీ గ్రంథాలయ చేర్మెన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ, బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మద్య మాంసాలకు దూరంగా వుండాలని, ఆయన ఆశయాలను సాధించి బంజారా సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోషం డి డి, డి ఎస్ పి రవీందర్, బంజారా ముఖ్య స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి ఫిబ్రవరి29: జగిత్యాల జిల్లా సర్పంచుల పోరం ఉప అధ్యక్షుడు, మేడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, భీమారం మండలంలోని ఈదుల లింగంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ వంగ వెంకటేష్ మరియుఈధులు లింగంపేట యూత్ టిఆర్ఎస్ అధ్యక్షుడు కోటగిరి నరేష్ వీరిద్దరూ కలిసి మేడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు రాజీనామా పత్రాన్ని అందజేశారు.



## అనాజ్పూర్ కాంగ్రెస్ నేత వెంకటేష్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : అనాజ్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని మిత్రుడు వెంకటేష్ కు అభినందనలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ తన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు శాలువాతో సన్మానం చేశారు వెంకటేష్ ఈ కార్యక్రమంలో అనాజ్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# తార్నాకలలో ఓ ఇంట్లో అగ్నిప్రమాదం

### సుమారు రూ.30లక్షల ఆస్తినష్టం





సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 29 తార్నాక స్ట్రీట్ నెం.1లో ఓ ఇంట్లో విద్యుత్ షాక్ కారణంగా గురువారం అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంటికి తాళాలు వేసి ఉండటంతో ఎవరు వెళ్లేందుకు వీలుకాకపోవడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యంది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా కాలిబూడిద అయ్యింది. మంటల్లో 7 తులాల భంగారు వస్తువులు, రూ. 5 లక్షల నగదు, రెండు ఏసీలు, టీవి, ఫర్నిచర్, మియాపూర్ స్థలం డాక్యుమెంట్, నిత్యావసర వస్తువులు, దుస్తులతో పాటు ఇల్లు పూర్తిగా కాలిబూడిద అయ్యిందని ప్రమాదంతో సర్వం కోల్పోయానని బాదితురాలు స్మిత కోటేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు ఫిర్యాదుతో అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. కాని అప్పటికే విలువైన వస్తువులన్ని కాలి బూడిదయ్యాయి. సర్వం కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఘటనా స్థలానికి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు త్రినేత్ర గౌడ్, బిజేపీ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ చేరుకొని వరిస్థితిని తెలుసుకున్నారు. బీ ఆర్ఎస్ నాయకులు సిహెచ్ సునీల్ ముదిరాజ్, మల్కరి పద్మ, వసంత, విజయ. శైలజ, మానస, సుజాత, గాయత్రితో పాటు వలువురు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వార బాదితులకు సహాయం అందేవిధంగా చూస్తామని చెప్పారు.

## కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య



చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 29 : కడుపునొప్పి భరించలేక గృహిణి ఉరి వేసుకుని మరణించిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 28 వ తేదీ సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో కల్వకోలు స్రవంతి భర్త అనిల్ రెడ్డి వయసు 28 సంవత్సరాలు, మాల్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తుంది. స్రవంతికి కుమారుడు కుమార్తె ఉన్నారు. స్వస్థలం మక్కపెల్లి ,గుర్రంపోడు భర్తతో కలిసి కురుమేడు లో ఉంటుంది.గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ భరించలేక బుధవారం సాయంత్రం 7 గంటల సమయంలో తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకొని చనిపోయినది. ఈ విషయమై మృతురాలు తల్లి సూర్య నాగమణి చింతపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సబ్ ఇన్స్పెక్టర్ బి యాదయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## విద్యార్థులు విద్యని ఆయుధంగా మార్చుకోవాలి.. విజయాన్ని బానిసగా చేసుకోవాలి.

### స్వర్ణ నంది అవార్డు గ్రహీత. ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం అనంతారం ప్రభుత్వ పాఠశాలలో అన్యువల్ డే సందర్భంగా నిర్వహించిన పాఠశాలలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ , మనిషి ఎదుగుదలకు నిర్దేశించేది చదువు, మనిషి మహొన్నత వ్యక్తిగా మార్చేది కూడా చదివేనని అన్నారు, పేద వర్గాల అభివృద్ధి చెందాలంటే విద్య ప్రధాన ఆయుధమని అన్నారు. గురువు ఎన్నో జ్ఞాన జ్యోతులను వెలిగించి ప్రతినిత్యం ఓ అద్భుత కృత్యం ఆవిష్కరిస్తాడు గురువు చూపిన గమ్యం. సుసంపన్నం మనలోని చెడు శక్తులను పట్టేసి కట్టేసి దూరంగా నెట్టేస్తాడు బతుకు ఎడారిని ఓ పచ్చని మాగానిగా మార్చేస్తాడు అని అన్నారు. ఎవరు ఎంత పేదరికంలో ఉన్న డబ్బు లేదు వ్యాపారం లేదు ఆదాయం లేదు అనే కారణాలతో పిల్లలను విద్యకు దూరం చేయవద్దని అన్నారు ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని విద్యావంతులుగా తయారు చేయాలి అప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు, స్వర్ణ నంది అవార్డు గ్రహీత యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు



## జలమండలి ఎండీని కలిసిన కార్పొరేటర్ పన్నాల

నాచారం, వార్త మిర్రర్, ఫిబ్రవరి 29 : జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డిని కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న భూగర్భ డ్రైనేజ్ అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాల్సిందిగా వినతిపత్రాన్ని అందజేసిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. సానుకూలంగా స్పందించిన ఎండి. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన మాదిగ జేఏసీ అధ్యక్షులు గణేష్



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 29, ( వార్త మిర్రర్ ): నూతనంగా బాధ్యతలు తీసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ ఎస్ఐ ని మాదిగ జేఏసీ అధ్యక్షులు, చిమిర్యాల ఐఎన్టిసి గ్రామ శాఖ అధ్యక్షులు దౌల గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అరికట్టాలని విన్నవించుకున్నారు.. మద్యం బెల్ట్ షాపుల అరికట్టే విదంగా చూడాలని కోరారు..ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు



## ఓపిసి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ కలిసిన వావిళ్ళపల్లి బిజెపి నాయకులు

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 29,( వార్త మిర్రర్ ): భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ని రాష్ట్ర కలిసిన ఓబిసి కార్యదర్శి తంగేళ్ల సత్తయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్ యాదవ్,జిల్లా నాయకులు అత్కురి రాములు,జిల్లా నాయకులు జక్కర్తి బిక్షపతి, నారాయణపుర్ మండల ప్రధాన కార్యదర్శి ఆత్కూరి గిరి బిజెపి రాష్ట్ర ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

# మేడిపల్లి మండలంలోని పలు గ్రామాలకు ఎస్డిఎఫ్ నిధుల మంజూరు

వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి ఫిబ్రవరి 29: జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘ భవనానికి 3 లక్షల 70 వేల రూపాయలు, విలయత బాద్ ఒడ్డెర కుల సంఘ భవనం కీ 3లక్షల రూపాయలు మరియు ఉమ్మడి మేడిపల్లి మండలం ముదిరాజ్ సంఘం భవనంకీ 4లక్షల రూపాయలు అభివృద్ధి కై ఎస్డిఎఫ్ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీని ఈరోజు మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి చేతుల మీదుగా కొండాపూర్ గ్రామంలోని ముదిరాజ్ సంఘానికి, విలేతబాద్ వడ్డెర కుల సంఘం మరియు ఉమ్మడి మండల ముదిరాజ్ సంఘం పెద్దమనుషులకు వారి వారి గ్రామాల కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల ద్వారా అందజేయడం జరిగింది.. ఈ గ్రామాల సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కెమ్ జలంధర్, మేడిపల్లి మండల బీసీ సేల్ ప్రధాన కార్యదర్శి మరిపెల్లి స్వామి గౌడ్, ఉప అధ్యక్షుడు మార్గం నర్సరెడ్డి,అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, మాజీ సర్పంచ్ ఉరుమడ్ల నర్సయ్య, కంటే పోచయ్య, మంగలి ఎర్రయ్య, ముస్కెం నాగరాజు, కృష్ణ, ఎండి అన్వార్,నారాయణ, శంకర్, రాజేశం, క్రాంతి,జంగిలి నరేష్, గంగాదారి గణేష్, నరవేణి



నరేష్, లింబాద్రి, నర్సయ్య, పిట్టల రాజం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు సోషల్ మీడియా ఇంచార్జి సాయిని గంగారెడ్డి..తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేట్ ఆస్పత్రి దౌర్జన్యాన్ని నిరసిస్తూ.. ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు ఆత్మహత్యాయత్నం

## యాజమాన్యం నుండి నాకు ప్రాణహాని ఉంది: మట్టయ్య




మిర్యాలగూడ, ఫిబ్రవరి 29:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురంలోని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం దౌర్జన్యాన్ని నిరసిస్తూ ఎం సిపిఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య గురువారం ఆస్పత్రి ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై బాధితుడి పక్షాన ఇటీవల వైద్య ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయగా ఢిల్లీ నుంచి డాక్టర్ డివి రావు అడ్వకేట్ గురువారం మధ్యాహ్నం ఫోన్ చేసి యాజమాన్యానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో నువ్వు మిర్యాలగూడలో తిరగలేవని బెదిరించడంతో పాటు నానా దుర్భాషలాడడంతో మనస్థాపానికి గురై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆసుపత్రి ముందు ఆత్మహత్య చేసుకున్నందుకు ప్రయత్నించానని మట్టయ్య తెలిపారు. ఆసుపత్రి ముందు బైఠాయించి నిరసన తెలిపి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారని ఆ తర్వాత పోలీసులు తమను



అక్కడికి తీసుకెళ్లారని తెలిపారు. స్థానిక గణేష్ మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ బాధితుడుకు జరిగిన అన్యాయంపై ఇటీవల వైద్య ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ విషయంపై అధికారులు విచారణ జరపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం 9949273624 నెంబర్ నుంచి తనకు కాల్ వచ్చిందని ఢిల్లీ నుంచి డాక్టర్.డివి రావు అడ్వొకెట్ గా మాట్లాడుతున్నానని చెప్పి వెంటనే రివర్ ఆస్పత్రి యాజమాన్య వద్దకు వెళ్లి క్షమాపణ చెప్పాలని హేచరించి నట్టు తెలిపారు. లీగల్ నోటీసు పంపించానని వెంటనే వెళ్లి క్షమాపణ చెప్పాలని లేకపోతే మిర్యాలగూడలో తిరగనివ్వనని బెదిరించినట్టు పేర్కొన్నారు. నాకెందుకు లీగల్ నోటీస్ పంపిస్తారు. నేనేమి తప్పు చేశానని అడిగాగా ఇష్టం వచ్చినట్లు అసభ్యకరంగా దూషించినట్లు తెలిపారు. ఎస్సీలపై గతంలో దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయని, దాన్ని దృష్టిలో ఉంచుకొని మనస్థాపానికి గురై కన్నా నేనే చనిపోతే బాగుంటుందని భావించి ఆసుపత్రి ముందు ఆత్మహత్యానికి పాల్పడినట్లు తెలిపారు. ఆస్పత్రి యాజమాన్యం రవీందర్రెడ్డి, వీరారెడ్డి సైదిరెడ్డి, న్యాయవాది డివి రావు డాక్టర్ సంపత్ కుమార్ లతో తనకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేస్తు వారి నుండి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అన్యాయంగా తనను వేధిస్తున్న ఆసుపత్రి యాజమాన్యంపై న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు కాశీ, భరత్, కిరణ్, అనిల్, వినయ్ ఉన్నారు.

# ఏరియాలో 90శాతం బొగ్గు ఉత్పత్తి: జిఎం ఏ మనోహర్

మందమర్రి ఫిబ్రవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి : ఏరియాలో ఫిబ్రవరి మాసంలో 90శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు.గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి నెలలో ఏరియాలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం గురించి వివరించారు. ఫిబ్రవరి మాసంలో ఏరియాలోని కేకే 5 గని 104శాతం, కాసిపేట గని 33శాతం, కాసిపేట-2 గని 34శాతం, శాంతిఖని గని 20శాతం,కేకే ఓసిపి 97శాతం, ఆర్కే ఓసిపి 117శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన వివరించారు.ఫిబ్రవరి నెలలో భూగర్భ గనుల ద్వారా కేవలం 40శాతం ఉత్పత్తి సాధించగా, ఓసిపి ల ద్వారా 107శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు.2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏరియా ఉత్పత్తి లక్ష్యంలో ఫిబ్రవరి మాసం వరకు 90శాతం లక్ష్యాన్ని సాధించామని వివరించారు.ఫిబ్రవరి మాసంలో 2.91లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయగా, 68రేకులతో 2.76లక్షల టన్నుల బొగ్గును రైలు మార్గం గుండా రవాణా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి నెలలో 0.16లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం గుండా రవాణా చేయడం జరిగిందని తెలిపారు.ఫిబ్రవరి మాసంలో 31.15లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని వెలికితీయడం జరిగిందన్నారు.ఏరియాలోని ఆర్కేపి ఓసిపి,కేకే 5 గనులు ఫిబ్రవరి మాసంలో 100శాతానికి పైగా బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని,ఆయా గనుల అధికారులకు,సూపర్వైజర్లకు,ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఏరియాలో మిగిలిన గనులు సైతం ఉత్పత్తిలో పుంజుకొని, తమకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించి,ఏరియాను ప్రగతి పథంలో నడపడానికి అందరూ కృషి చేయాలన్నారు.ఏరియాలో




భూగర్భ గనులు ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్నాయన్నారు.ఏరియాలో ఉత్పత్తి లక్ష్యసాధన మరింత మెరుగుపరుచుటకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ,సంస్థ ఉత్పత్తిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణి వ్యాప్తంగా ఫిబ్రవరి మాసంలో కొత్తగూడెం,ఆర్జీ 1, ఆర్జీ 2, ఆర్జీ 3, అడ్రియాల, శ్రీరాంపూర్ ఏరియాలు 100శాతానికి పైగా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాయని తెలిపారు. అదేవిధంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం,ఇల్లందు, మణుగూరు, ఆర్జీ 3, బెల్లంపల్లి ఏరియాలు 100 శాతానికి పైగా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 50వ వార్షిక మహాశివరాత్రి మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించిన మున్సిపాలిటీ చైర్మన్ వెన్‌రెడ్డిరాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 29 చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయం లో శ్రీ శ్రీ శ్రీ భవాని సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామీ వారి దేవాలయం %ఽ% శ్రీ శ్రీ శ్రీ సీతా రామచంద్ర స్వామీ దేవాలయం ఉత్సవ నిర్వాహకులు ఉప్పల కృష్ణ గుప్త, ఉప్పల అశోక్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించే 50వ వార్షిక మహాశివరాత్రి మహోత్సవ కరపత్రాలను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. తనంతరం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ను ఘనంగా శాలువా తో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ చౌటుప్పల్ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో కాశీ విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మహాశివరాత్రి రోజు గాంధీ పార్కులో ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ఈ యొక్క మహోత్సవానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి స్వామివారి కృప కటాక్షాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్, నాయకులు వరగంటి రాజేందర్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, వరగంటి మహేందర్ గౌడ్, కందగట్ల చరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు..



# ఆస్తి పన్ను అపరాధ రుసుముపై 90శాతం మాఫీ

## మార్చ్ 31వ తేదీ చివరి అవకాశం




కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి29:వన్‌టైమ్ సెటిల్మెంట్(ఓటీఎస్)గా ఆస్తిపన్ను బకాయిల పెనా ల్టీలపై 90 శాతం రాయితీ సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. మార్చ్ 31వ తేదీ వరకు వడ్డీ పై 90 శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం అవకాశం ఇచ్చింది.వడ్డీతో ఆస్తి పన్ను చెల్లించిన వారికి రానున్న ఆర్థిక సంవత్సరంలో చెల్లించిన వడ్డీని అసలులో నుంచి మినహాయించి మిగతా మొత్తాన్ని స్వీకరిం చినట్లు వివరించారు. ఆస్తిపన్ను వడ్డీ పై రాయితీ కల్పించాల్సిందిగా జీహెచ్ఎంసీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.ఆస్తి పన్ను జీహెచ్ఎంసీకి ప్రధాన ఆదాయ వనరుల్లో ముఖ్యమైనది. త్వరలో ముగియనున్న ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యం రూ. 2100 కోట్లు.ప్రస్తుతం జీహెచ్ఎంసీ ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోంది. నెలనెలా సిబ్బంది జీతభత్యాల చెల్లింపులు సకాలంలో చేయలేకపోతోంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం గతంలో పలు పర్యాయాలు కల్పించిన ఓటీఎస్ సదుపాయాన్ని మరోమారు కల్పించాల్సిందిగా కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.వడ్డీ పై రాయితీ అమల్లోకి వస్తే ఆస్తిపన్ను బకాయిదారులు అసలుతో పాటు బకాయిల వడ్డీలపై కేవలం10 శాతం పెనాల్టీ చెల్లిస్తే సరిపోతుంది.ఆస్తి పన్ను చెల్లింపుదారులకు వెసులుబాటుగా ఉండటమే కాకుండా జీహెచ్ఎంసీ ఆర్థిక కష్టాల నుంచి గెట్టెక్కేం దుకూ దోహదపడుతుంది.రాష్ట్ర ప్రభుత్వానికి వివరిస్తూ కమిషనర్ లేఖ రాశారు. పరిశీల నలోకి తీసుకుని అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆస్తిపన్ను బకాయిలు (వడ్డీలపై పెనాల్టీలతో సహా) 4,95,628. ప్రైవేట్ యజమానుల భవనాలకు సంబం ధించి బకాయిలు రూ.1887.59 కోట్లు కాగా,వడ్డీల పెనాల్టీలతో రూ.4522.18 కోట్లకు పేరుకుపోయాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 1800 భవనాల నుంచి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలు రూ. 1622.16 కోట్ల రూపాయలు, వడ్డీల అపరాధ రుసుముతో సహ రూ.5281.21 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి.అన్నీ కలిసి బకాయి పడ్డ ఆస్తి పన్ను మొత్తం రూ.9803.39 కోట్లు.ఆస్తి పన్ను చెల్లింపు దారులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే సుమారు నాలుగు వేల కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి ఆస్తిపన్ను రూపంలో ఆదాయం రానుంది.



## తిమ్మాయపల్లి ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా పెండల నర్సయ్య..ఉపాధ్యక్షులుగా కల్లూరి రాజయ్య

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ నూతన బాడీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా పెండల నర్సయ్య,ఉపాధ్యక్షులుగా కల్లూరి రాజయ్య ,ప్రధాన కార్యదర్శిగా పెండల రాజు,క్యాషియర్ గా దానబోయిన రాజు ని యూనియన్ సభ్యులు అందరి సమక్షంలో ఎన్నుకొని శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లా డుతూ ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.యూనియన్ అభివృద్ధికి కి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత ఏ జే ఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో.

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదగిరి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన పాల్వంచ మనోహర్ జానకమ్మ దంపతుల కుమార్తె కళ్యాణి వివాహ వేడుకల సందర్భంగా వారి కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 10000/వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందించారు.ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ టీం సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు



## మున్సిపాలిటీలలో ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 29:-( వార్త మిర్రర్) ఆస్తిపన్ను వడ్డీపై 90శాతం రాయితిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీలలో ఆస్తిపన్ను చెల్లించేందుకు 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ ఈ నెల 27న జిఓ ఆర్టీ నెంబర్ 101ను మునిసిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. దానాకిశోర్ జారీ చేశారని ఆయన తెలిపారు. మిర్యాలగూడలో 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు సుమారు 16 కోట్ల రూపాయలు బకాయిలున్నారని అందులో 8.20 కోట్ల రూపాయలు వడ్డీ అని అయితే జారీ అయిన జిఓ వల్ల మునిసిపాలిటీకి రూ82లక్షలు మాత్రమే వస్తాయని, మిగిత రూ.7.4కోట్ల రూపాయల మేర పన్నుదారులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూలు ప్రత్యేక కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆరుగురు బిల్ కలెక్టర్లు ఆరు బిల్లింగ్ మిషన్లతో వసూలు చేస్తున్నారని, మరో బిల్లింగ్ మిషన్లు వస్తున్నాయని వార్డు ఆఫీసర్లతో వసూలు కార్యక్రమం వేగవంతం చేస్తామని ఆయన అన్నారు.ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ డి. కళ్యాణి, అకౌంటెంట్ ఎం. కళ్యాణి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ లున్నారు.



## అనంతారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన అన్యువల్ డే

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతంకు కృషిచేసిన ర్యాకల శ్రీనివాస్ కు సన్మానం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం అనంతరం జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన అన్యువల్ డే విద్యార్థులు ఘనంగా నిర్వహించారు విద్యార్థుల నాట్య ప్రదర్శనలు ముఖ్య అతిథిగా విచ్చేసిన ర్యాకల శ్రీనివాస్ కు డివో. ఎంఈఓ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి, కార్యక్రమానికి విచ్చేసిన ర్యాకల శ్రీనివాస్ నీ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ. పేద విద్యార్థులకు ఏం కావాలో తెలుసుకుని మరి సైకిళ్లు స్టడీ మెటీరియల్స్ అందించే నాయకుడని తన ప్రతి పుట్టినరోజు ప్రభుత్వ పాఠశాలలో జరుపుకొని విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ అందిస్తాడని శ్రీనివాసుని కొనియాడారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ర్యాకల శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించామని తెలిపారు ఈ కార్యక్రమంలో డివో, ఎంఈఓ, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శివాలయం దేవాలయం నిర్మాణం భూమిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్





నేరేడు గోమ్ము ఫిబ్రవరి 29 వార్త మిర్రర్ : నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు శివుని అనుగ్రహం పొందాలని ఆయన అన్నారు. దేవచింతలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిస కేతవత్ బాలు, పీఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, కేతవత్ రవీందర్,ఆరేకంటి రాములు, పల్స వెంకటయ్య, వడత్యా బాలు, మాజి సర్పంచ్ పంబల అంజయ్య, కుంభం నరేష్ గౌడ్, శ్రీపతి అంజయ్య, కేతవత్ చెన్న, జగన్, ఎలుక రాములు, కుంభం అంకలు, యుగెందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి తదతరులు ఉన్నారు.

# మేము హెల్మెట్ దరిస్తున్నాం.. మీరు తప్పకుండ ధరించండి

## ట్రాఫిక్ సిబ్బందికి వారి పిల్లలకు హెల్మెట్లను పంపిణీ చేసిన ఐపీఎస్, డిసిపి సుబ్బారాయుడు



సికింద్రాబాద్ వార్త మిర్రర్ ఫిబ్రవరి 29.... అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, నార్త్ జోన్ ట్రాఫిక్ హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో సికింద్రాబాద్ పీ.జీ. కాలేజ్ ఆడిటోరియం లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు వారి పిల్లలకు ఉచితంగా హెల్మెట్ లను పంపిణీ చేశారు. వారి సిబ్బంది రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్-1 ఐపీఎస్ సుబ్బారాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ సుబ్బారాయుడు మాట్లాడుతూ ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్ , రాంగ్ రూట్ , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారు అని అన్నారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అని చెప్పారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వాహనం ముందు కూర్చున్న వ్యక్తి ప్రాణాలు ఎంత ముఖ్యమో వెనుక కూర్చున్న వ్యక్తి ప్రాణాలు కూడా అంతే ముఖ్యం అని తెలిపారు. హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడే ఆయుధం. సెల్ ఫోన్ పగలకుండ స్క్రీన్ గార్డ్, పౌచ్ లు వేయిస్తాం కానీ బైక్ నడిపేటప్పుడు మాత్రం తలా పగలకుండ హెల్మెట్ ధరించం . సెల్ ఫోన్ కు వున్నా విలువ కూడా మన తలకు లేదా అని ప్రశ్నించారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే జీవిత భీమా క్లెయిమ్ కాదు. 2023 నాటికి హైదరాబాద్లో దాదాపు 56.9 లక్షల ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, అందులో 18 లక్షల మందికి పైగా హెల్మెట్ ధరించలేదని తెలిపారు. హెల్మెట్ లేని ప్రయాణం నేరం ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ. 1,200 వరకు జరిమానా విధిస్తారని, మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ అవుతుందన్నారు. వేగం థ్రిల్ ఇస్తుంది కానీ అది జీవితాన్ని చంపుతుందన్నారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లిక్ రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదన్నారు.అలా వాహనాలు నడిపినచో రూ.5000 వరకు చలాన్, మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారని వాహనాలు నిర్లక్ష్య%శీ%గా నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు, ట్రాక్స్ ఎస్ సొసైటీ రోడ్ సేఫ్టీ వారి సహకారంతో సుమారు 200 మంది ట్రాఫిక్ సిబ్బంది మరియు వారి పిల్లలకు 400 హెల్మెట్స్ ఉచితంగా డీసీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ. జె రవికుమార్ వయసు ప్రిన్సిపల్ డాక్టర్ మృదుల ట్రాక్స్ ఎస్ సొసైటీ ప్రాజెక్ట్ హెడ్ ఆరాధన జైన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేష్ నీమ్ కార్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ఎస్ రంగారావు, టిటిఐ బేగంపేట ఏసీపీ, నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి శంకర్ రాజు, బోయిన్ పల్లి, మారేడ్పల్లి బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్ల తోపాటు టిటిఐ బేగంపేట్ ఇన్స్పెక్టర్ వి. రామచందర్ పాల్గొన్నారు.

# పడమటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 29 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్. అనంతరం పడమటి పల్లి మనం మనబడి ఫౌండేషన్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేస్తానన్నారు పాఠశాలకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషిని అభినందించారు పూర్వ విద్యార్థులు పాఠశాల కావలసిన అదనపు గదులు ప్రహరీ గోడ మరుగుదొడ్ల నిర్మాణం మంచినీటి సౌకర్యం సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు వెంటనే సానుకూలంగా స్పందించి తక్షణ సహాయంగా 5 లక్షలు ప్రహరీ గోడకి స్కూల్ మరమ్మతులకు హామీ ఇవ్వడం జరిగింది. మిగిలిన హామీలను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పడమటి పల్లి పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మనం మనబడి ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ జానీ యాదవ్ మాజీ ఎంపీపీ పల్లా నర్సింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి , నారాయణ రెడ్డి,ఎంపీడీవో, ఎంపీటీసీ పల్లె పర్వతాలు ,మాజీ సర్పంచులు కిన్నెర యాదయ్య వాంకుడవత్ రాజ్ కుమార్ కదారి రాములు పాత్లావత్ ధర్మ పూర్వ విద్యార్థులు పల్లా దేవేందర్



రెడ్డి సూరపల్లి వెంకట్ కాటం ఎల్లయ్య శ్రీనివాసులు రవి నాయక్,వలమల్ల ఆంజనేయులు,పి రాజవర్ధన్ రెడ్డి,శివ,గోలి శ్రీనివాస్ రెడ్డి, పల్లె ప్రేమకుమార్ గ్రామ పెద్దలు పల్లా భూపతి రెడ్డి ముత్తని రవీందర్ రెడ్డి కాటం గోవర్ధన్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...



## పెద్దమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ ప్రతిష్టాపన మహోత్సవంకు దాతల విరాళాలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ముదిరాజుల ఆరాధ్య కుల దైవం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ మహోత్సవానికి ముదిరాజ్ సంఘం నాయకుల కోరిక మేరకు స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 60,116 రూ.లు, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ 25,116 రూ.లు, మరియు జక్క శివా రెడ్డి 25,116 రూ.లు, మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు 10,116 రూ.లు వితరణ చేయడం జరిగింది. వారికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని పెద్దమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ మహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని, ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు కోరారు .ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు తవిటి రాములు, సభ్యులు బండారు కనకయ్య, బండారు సత్యనారాయణ, గూడపూరి స్వామి, దొంతరబోయిన మురళీకృష్ణ, తవిటి నరసింహ, తవిటి నాగరాజు, తవిటి మల్లయ్య,తవిటి వెంకటేశ్వర్లు, తవిటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## మొటకొండూర్ మండల కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల మధు గౌడ్ కుమారుని వివాహానికి హాజరైన మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యెల్లాంలా సంజీవరెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లి గ్రామ స్టేజి వద్ద గల సన్ రైసె ఏ టి ఆర్ కన్వెన్షన్ హాల్లో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రదనకార్యదర్శి కాటేపల్లి గ్రామానికి చెందిన పచ్చిమట్ల మధు గౌడ్ కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధువారులను ఆశీర్వదించిన ఆలేరు నియోజకవర్గ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిమట్ల మదర్ గౌడ్,ప్రధానకార్యదర్శి నెమ్మని సుబ్రమణ్యం , మోటకొండూరు మండల మాజీ ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధమల్ల నర్సింహా,శివరాత్రి మస్త్యాగిరి, ఎంపల్ల ఎల్లా రెడ్డి, పచ్చిమట్ల అమరెందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీపూర్ గ్రామంలో శివాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో శివాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి,శాలువతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఆధ్యక్షులు పాకాల మాహిపాల్ రెడ్డి,మండల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

మందమర్రి ఫిబ్రవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి : మండలంలోని అందుగులపేట, నార్లపూర్ గ్రామాలలో బుధవారం ఫైలేరియా(భోదకాలు) వ్యాధి నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారాయుడు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత లు వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించగా, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల నుండి రక్త నమూనాలు సేకరించారు.ఈ సందర్భంగా పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ,ఉకరెరియా బ్యాంక్రాఫ్టీ క్రిమి దోమ కాటువలన ఫైలేరియా వ్యాధి వస్తుందని, రాత్రిపూట మాత్రమే వ్యాధికారక క్రిమి రక్తంలోకి ప్రవేశిస్తుందని వివరించారు. అందుకోసమే రాత్రిపూటనే రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వైద్య సిబ్బందిని 6 టీంలుగా విభజించి, 300 మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సిహెచ్ఓ కే గంగాధర్,ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది శిరీష్, శ్యాంసుందర్, శ్యాంబాబు,ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు



## ఉద్యమకారుల ఫోరం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంను జయప్రదం చేయాలి

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గురువారం రోజున ఉద్యమకారుల కమిటీ సమావేశంనిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 11 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణఉద్యమకారుల ఫోరం రాష్ట్ర విస్తృత స్థాయిసమావేశం,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగు సభను జయప్రదం చేయాలని తెలంగాణఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్అన్నారు,గురువారంమండలకేంద్రంలోఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించిన,సమావేశంలోమాట్లాడుతూతెలంగాణఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం పట్ల పోరం కృతజ్ఞతలు తెలిపింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమంలో అనేకమంది నష్టపోయిన వారిని గుర్తించి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు మారగోని శ్రీనివాస్ గౌడ్ బోడిగే సుదర్శన్ గంధమల్ల మల్లమ్మ,ఐటి పాముల పుష్పమల్లం,వెంకటేశం,జోగు అంజయ్య,మంటి రమేష్ కదిరేని స్వామి మట్టి లింగయ్య. తదితరులు పాల్గొన్నారు.



## రానున్న లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంకండి

### చర్లపల్లిలో ఆత్మీయ సమావేశం

కాప్రా వార్త మిర్రర్ ఫిబ్రవరి29:రానున్న లోక్ సభ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మల్కాజిగిరి పార్లమెంటులో మరో సారి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని అన్నారు.చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో డివిజన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా శ్రీదేవి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరమేశ్వర్ రెడ్డి,బొంతు శ్రీదేవి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సీనియర్ కాంగ్రెస్ సీతారాం రెడ్డి,అంజి రెడ్డి,చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి,యాదగిరి,నాగిళ్ల బాల్ రెడ్డి,సత్తి రెడ్డి,పెద్ది నాగరాజ్,గోపాల్ యాదవ్,ఆనంద్ గౌడ్,బోడిగా ప్రభాకర్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,శ్రీకాంత్,శ్రవణ్ కుమార్ గౌడ్,లింగం నాయక్,ముస్తాక్,వెంకటేష్ గౌడ్,ఖదీర్,శివ గౌడ్,క్రాంతి,హీరాలాల్ నాయక్,వీరన్న నాయక్,శివకుమార్ గౌడ్,యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ముగిసిన రెండు రోజుల జాతీయ సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 29... ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు ప్రక్రియలో అధ్యాపకులను సన్నద్ధం చేసేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సంయుక్తంగా ఓయూ సైన్స్ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ముగిసింది. అంతర్గత నాణ్యతా హామి విభాగం... ఐక్యూఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు న్యాక్ గుర్తింపులో అనుసరించే ప్రక్రియపై అవగాహన కల్పించారు. న్యాక్ గుర్తింపులో కీలకమైన బోధన, అధ్యయన పద్ధతులు, పరిశోధన, మౌళిక వసతులు తదితర అంశాలపై ఆయా విభాగాల్లో నిష్ణాతులు హాజరై ప్రసంగించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మణిపూర్ కేంద్రీయ విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య టి. తిరుపతిరావు.... ఉన్నత విద్యలో నాణ్యత హామీ, ఇతర అకడమిక్ ఎక్సలెన్స్ నిర్ధారించటంలో న్యాక్ గుర్తింపు ప్రక్రియపై మాట్లాడారు. రెండు రోజుల జాతీయ సదస్సులో ప్రముఖులు ఇచ్చిన దృక్పథాలు, అంతర్దృష్టితో కూడిన చర్చలు ఫలితాల ప్రతిబింబించే దిశగా సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గౌరవ అతిథిగా హాజరైన ఓఎస్డీ ఆచార్య బానోత్ రెడ్యానాయక్.... ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాల హామీలో ఉస్మానియా విశ్వవిద్యాలయ నిబద్ధతను వివరించారు. విద్యాబోధన, పరిశోధనల్లో నాణ్యతను మరింత పెంచేందుకు ఇటీవలి కాలంలో వర్శిటీలో తీసుకొచ్చిన సంస్కరణలను వెల్లడించారు. రెండు రోజుల సదస్సులో భాగంగా జరిగిన చర్చలు, కీలకాంశాలు, సిఫార్సుల సమగ్ర అవలోకాన్ని ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ ఎ. విజయ భాస్కర్ రెడ్డి నివేదించారు. రెండు రోజుల సదస్సును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ శిరీష కృతజ్ఞతలు తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపుదల, నాణ్యమైన విద్యను అందించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.






## పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
## మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు

మందమర్రి ఫిబ్రవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణ ప్రజలు ఇంటి పన్నులు, నీటి కుళాయి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, ఎంక్రోచ్మెంట్ పన్నులు,ఇతర పన్నుల బకాయిలు సకాలంలో చెల్లించి, పట్టణాభివృద్ధికి సహకరించగలరని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నివాస గృహాలకు సంబంధించి ఇంటి పన్ను బకాయిలు ఉన్నవారికి 90శాతం వడ్డీ రాయితీ కల్పించిందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ మార్చి 31 లోపు తమ పన్నులు చెల్లించాలని కోరారు. లేని యెడల రాష్ట్ర మున్సిపల్ చట్టం 2019 ప్రకారం ఆస్తు లను జప్తు చేయడం తోపాటు నీటి కొళాయిని తొలగించడం జరుగుతుందని తెలిపారు.

# తంగళ్ళపల్లిలో ఇంటింటా నేషనల్ హెల్త్ సర్వే పర్యటన



## పర్యవేక్షించిన మండల ఎంపీటీసీల
## పోరం ఉపాధ్యక్షులు ఎంపిటిసి కోనే శేఖర్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 : సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో తేదీ 28/ 02/ 24 రోజు నుండి నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే పర్యటనను ఎన్ ఎఫ్ ఏచ్ ఏస్ సర్వే బృందం శ్రీనివాస్ నేతృత్వంలో గ్రామంలో స్థానిక ఆశా కార్యకర్తలతో కలిసి సర్వే కొనసాగిస్తున్నారు.రెండవ రోజు గురువారం రోజున సర్వేలో భాగంగా ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటి యజమాని వివరాలు స్వీకరిస్తూ ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు.ఇట్టి కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి కోనే శేఖర్ పాల్గొని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే చేస్తున్న బృందానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని సూచించారు.గ్రామాల్లో వ్యాపిస్తున్న వివిధ ఆరోగ్య సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయుటకు ఈ సర్వే దోహదపడుతుందని తెలియజేశారు.సర్వే నివేదిక ప్రకారం కొద్దిరోజుల తర్వాత మరో నేషనల్ హెల్త్ సర్వే బృందం గ్రామాల్లో పర్యటించి గ్రామంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతున్న అనారోగ్య సమస్యలు వివరాలు సేకరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ సర్వే బృందం టీం సభ్యులు ఆశా కార్యకర్తలు స్వప్న, మమత,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

మందమర్రి ఫిబ్రవరి 29: వార్త మిర్రర్ ప్రతినిధి రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహశీల్దార్ చంద్రశేఖర్, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు తెలిపారు.మండలంలోని చిర్రకుంట గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి,పౌర హక్కులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పౌర హక్కుల కు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. హక్కులు ఎలా వినియోగించుకోవాలని వివరిస్తూ, దళితుల భూ సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రతి దళిత బిడ్డ చదువుకోవాలని, చదువుకుంటేనే సమాజంలో గొప్ప గొప్ప స్థానాల్లో ఉండోచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది,మాజీ గ్రామ సర్పంచ్ ఓడ్నాల కొమరయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం పోసానికుంట సమీపంలో బునాదిగాని కాల్వలో అదుపుతప్పి పల్టీ కొట్టిన ట్రాక్టర్. స్పాట్ లో మృతి చెందిన డ్రైవర్. ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని డెడ్ బాడీని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించిన పోలీసులు.కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుని పేరు గట్టు చందు తండ్రి నర్సింహా(23) . మృతునికి భార్య ఒక కుమార్తె(2) ఉన్నట్లు తెలిపారు.




## డిఎస్సి నోటిఫికేషన్ విడుదల
## చేసిన ప్రభుత్వం హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 29 : డిఎస్సి నోటిఫికేషన్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రోజు విద్యాశాఖ అధికారులతో కలసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు.




## విద్యార్థుల రాజకీయ పార్టీ దేవరకొండ
## డివిజన్ అధ్యక్షులుగా ఎస్కే ఇమ్రాన్ నియామకం

దేవరకొండ ఫిబ్రవరి 29 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో విద్యార్థుల రాజకీయ పార్టీ (విఆర్పి) గురువారం నాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులుగా దేవరకొండ పట్టణానికి చెందిన ఎస్కే ఇమ్రాన్ కి నియామక పత్రాన్ని విద్యార్థుల రాజకీయ పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి, అడ్వకేట్ నూనె సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల రాజకీయ పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి నూనె సురేష్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల ఆశయాలు సాధన కోసం పురుడు పోసుకున్న పార్టీ విద్యార్థుల రాజకీయ పార్టీ అని వారు అన్నారు.దేశ ప్రజలకు ఉచిత విద్య ,వైద్యం కోసం విద్యార్థుల రాజకీయ పార్టీ పోరాడుతుందన్నారు. స్థానిక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కోసం నిరంతరం ఉద్యమిస్తామని వారు అన్నారు.ఆయన వెంట ఈ లికార్యక్రమంలో ఇమ్రాన్,హరి, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ ఫిబ్రవరి 29 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని, నియోజకవర్గ అభివృద్ధి కి ఆహోర్నిశలు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు..గురువారం నాడు దేవరకొండ మండలంలోని కట్టకొమ్ముతాండలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును,గుడ్డిలచ్య తండాలో 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డును,ముదిగొండ గ్రామంలో 5 లక్షల సీసీ రోడ్డును, 6 లక్షలతో చేపట్టే పైప్ లైన్ పనులను ప్రారంభించారు. అదేవిధంగా జరుపుల తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ను, 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డును, పాత్లవత్ తండాలో 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. బండ మీద తండాలో 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో గ్రామాలు తండాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ జానీ యాదవ్,దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,మాజీ ఎంపీపీ పల్లా నర్సింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్,ఎంపీడీఓ సుదర్శన రెడ్డి,పీఆర్ ఏ ఈ శంకర్,ముదిగొండ ఎంపీటీసీ జీవన్ రెడ్డి,పడమటిపల్లి ఎంపీటీసీ పర్వతాలు, పల్లా దేవేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్.నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ.వలమల్ల ఆంజనేయులు. ఆయా గ్రామాల మాజీ సర్పంచులు. శివయ్య.నార్య నాయక్.సత్యం.బాలు. సర్య.సీత్య నాయక్ కొటేస్. రాజు.పాండు నాయక్.గోవిందు. వరుణ్. తదితరులు ఉన్నారు...

## పార్కింగ్ చేసి ఉన్న వాహనాలే టార్గెట్ లిఅద్దాలు పగలగొట్టి దొంగతనం చేసే ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్ట్

మిర్యాలగూడ ,ఫిబ్రవరి:-29 (వార్త మిర్రర్) : పార్కింగ్ చేసిన కారు అద్దాలను పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వీరి వద్ద 2,77,000/ రూపాయల నగదు, రెండు సెల్ ఫోన్లు ఒక ఎర్టిగా కారు ను స్వాధీనం చేసుకున్నట్టు మిర్యాలగూడ డి.ఎస్.పి ఎం రాజశేఖర్ రాజు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో విలేకరులకు తెలియజేశారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు1. పిట్ల మహేష్ తండ్రి మోష, వయస్సు 36 సం, కులం. ఎరుకల, వృత్తి కేబుల్ టీవీ ఆపరేటర్, గ్రామం కప్రాలతిప్ప, మండలం బోగొల్ , నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ 2. ఆవుల రాకేష్ తండ్రి దావీదు, వయస్సు 26 సం, కులం. ఎరుకల, వృత్తి: సుతారి పని, కప్రాలతిప్ప గ్రామం, బోగొల్ మండలం, నెల్లూరు జిల్లా వీరు ఎరువురు జనవరి 30 న నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలోని చిన్న గూడెం గ్రామానికి చెందిన రావుల శంకర్ టాటా ఏసీ ట్రాలీ లో గొర్రె పిల్లలను వ్యవసాయ మార్కెట్ కమిటీ అవంతిపురంలో అమ్మగా వచ్చిన 97 వేల రూపాయలను టవలులో చుట్టి వాహన క్యాబిన్లో ఉంచుకొని పట్టణములోని ఎఫ్సీఐ దగ్గర ఉన్న హోటల్ కి వెళ్లి వచ్చి చూడగా వాహనం ఒక డోరు అద్దాలను పగలగొట్టుకొని క్యాబిన్ డోర్ లో ఉన్న నగదును దొంగతనం చేశారు. ఈ కేసు పై దర్యాప్తులో భాగంగా గురువారం ఉదయం కోదాడ-జడ్చర్ల ఎన్హెచ్ 167 రోడ్డులోని బాధలపురం స్టేజి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపీ 39 హెచ్, జె 8369 నెంబరు గల ఎర్టిగా కారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండగా వారి కారును ఆపి చూడగా, వారి వాహనంలో అద్దాలను పగలగొట్టుటకు వాడే పనిముట్లు, కొంత నగదు కలిగి ఉండగా వారిద్దరిని విచారించగా వారు పై నేరంతో పాటు మిర్యాలగూడెంలో రెండు చోట్ల నగదు దొంగిలించిన కేసులను కూడా ఒప్పుకున్నారని



తెలియజేశారు.వీరి వద్ద నుండి మిర్యాలగూడ రూరల్ , టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు కేసులకు సంబంధించిన మొత్తం చోరి సొత్తు 2,77,000/-నగదు, రెండు సెల్ ఫోన్లు , ఎర్టిగా కారు, చోరీకి ఉపయోగించే పనిముట్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్టుగా డిఎస్పి తెలియజేశారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్టు చేసి, చోరీ చేసిన సొత్తు రికవరీ చేసిన మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, రూరల్ ఎస్సై జి, సతీష్ ,ఎస్.ఐ సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ గిరి, కానిస్టేబుళ్లు .ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, సైదులు లను డి.ఎస్.పి అభినందించారు.



## చౌటుప్పల్ డివిజన్ ఆర్డీవో వినతిపత్రం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 29 : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 165,167,168,169,170, గల ఈ వెంచర్ 2001లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ చేయడం జరిగింది. చౌటుప్పల్ ఆర్డీవో ఈ సర్వే నెంబర్లపై వినపత్రం అందించడం జరిగింది.ఇట్టి సర్వే నెంబర్లు తనిఖీ చేసి రోడ్లను సైతం అమ్మడం జరుగుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని13వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ రాజు ఆర్డీవో ను కోరడం జరిగింది.


# మనం మనబడి ఫౌండేషన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్

## విద్య నేర్చుకున్న పాఠశాలకు కృషి చేస్తున్న పూర్వ విద్యార్థులు





దేవరకొండ ఫిబ్రవరి 29 వార్త మిర్రర్ : జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, పుట్టిన ఊరును మరువకుండా చదువుకున్న బడికి పుట్టిన ఊరిని మరవకుండా ఏదో చేయాలన్న దృఢమైన సంకల్పంతో పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం విద్యావంతులుగా ఇంజనీర్లుగా విదేశాల్లో స్థిరపడి వారి వారి ఉద్యోగాల బిజినెస్ రీత్యా ఎప్పటికప్పుడు బిజీగా ఉన్నప్పటికీ చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలన్న తపనతో పూర్వ విద్యార్థులు మనం మనబడి ఫౌండేషన్ గా ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలుగా వారు చదువుకున్న పాఠశాలకు వెన్నుదన్నులుగా నిలుస్తున్న పూర్వ విద్యార్థులు.. దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులు ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసుకొని విద్య నేర్చుకున్న పాఠశాలకు ఎప్పటికప్పుడు వారికి తోచిన సహాయం అందజేస్తున్నారు. వాటిలో భాగంగానే గురువారం నాడు పడమటి పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు వారిలోని సృజనాత్మకత ను వెలుగు తీసేందుకు సైన్స్ ఫెయిర్ అనే కార్యక్రమాన్ని మనం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. పాఠశాలలో సైన్స్ ఫెయిర్ సందర్భంగా ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మనం మనబడి ఫౌండేషన్ నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య నేర్చుకున్న పాఠశాలను మరింత అభివృద్ధి చెందాలని ప్రద్రుడ సంకల్పంతో ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్న పూర్వ విద్యార్థులను మనం మనబడి ఫౌండేషన్ వారిని ఎమ్మెల్యే అభినందించారు.. రాబోవు రోజులలో మరింత మంచి కార్యక్రమాలు విద్యార్థులకు తోడ్పడే కార్యక్రమాలను నిర్వహించాలని ఫౌండేషన్ వారికి ఆయన సూచించారు. అనంతరం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, మాజీ ఎంపీపీ పల్ల నరసింహారెడ్డి, మనం మనబడి ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ సూరేపల్లి వెంకట్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నేనావత్ శ్రీనివాస్, సెక్రటరీ కాటన్ ఎల్లయ్య గౌడ్, జాయింట్ సెక్రెటరీ పున్న విజయలక్ష్మి, ట్రెజరరీ నలమాద నారాయణరెడ్డి, జాయింట్ ట్రెజరరీ మశ్న శివకుమార్, గౌరవ సలహాదారులు పల్ల దేవేందర్ రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు పిన్నపురెడ్డి రాజవర్ధన్ రెడ్డి, వల్లమాల ఆంజనేయులు,పావురాల శ్రీనివాస్, బొడ్డుపల్లి మురళి,గోలి శ్రీనివాస్ రెడ్డి, పల్లె ప్రేమ కుమార్, దేప తిరుపతి రెడ్డి, ఆంగోత్ రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఝాన్సీ రాణి, ఉపాధ్యాయ బృందం విజయలక్ష్మి, నిర్మల,మనోహర్, శ్రీరామ్, గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు...



## డీవీకే సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 29 వార్త మిర్రర్ : యువత అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలో డిండి రోడ్లో గురువారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన డివికె సూపర్ మార్కెట్ ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో కూడిన ఇలాంటి సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని వారు అన్నారు. యువత అన్ని రంగాల్లో ముందుండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన వ్యాఖ్యానించారు. దేవరకొండ పట్టణంలో విశాలవంతమైన సూపర్ మార్కెట్ను ఏర్పాటు చేయడం ప్రజలు ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దేవరకొండ ఎంపీపీ నల్లగాస్ జాను యాదవ్,దేవరకొండ మాజీ ఎంపీపీ వల్ల నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి యూనిస్, వార్డు సభ్యులు నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, సూపర్ మార్కెట్ యాజమాన్యం వీరమల్ల కృష్ణయ్య, మహమ్మద్ అధిల్, మహమ్మద్ మన్సూర్, మహమ్మద్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుంచి ఆజియో ఆల్ స్టార్స్

బెంగళూరు, ఫిబ్రవరి 29: దేశీయ ఫ్యాషన్ దిగ్గజాల్లో ఒకటైన ఆజియో..సరికొత్తగా ఆల్ స్టార్స్ సేల్‌ను ప్రకటించింది. మార్చి 1న ప్రారంభమైన ఈ ప్రత్యేక ఆఫర్ కింద 6 వేలకు పైగా బ్రాండ్స్‌ను 50 శాతం నుంచి 90 శాతం వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తున్నది. ఈ విక్రయ సమయంలో ఉత్తమంగా షాపింగ్ చేసిన వారిలో ప్రతి ఎనిమిది గంటలకు రూ.1,09,900 విలువైన ఐఫోన్ 15(512 జీబీ), రూ.1,49,900 ధర కలిగిన యాపిల్ మ్యాక్‌బుక్, రూ.1,61,999 విలువైన సామ్‌సంగ్ ఎస్ 23 అల్ట్రా 512 జీబీ సామర్థ్యం కలిగిన మొబైల్‌ను గెలుచుకునే అవకాశాన్ని కల్పించినట్లు కంపెనీ సీఈవో వినీత్ నాయర్ తెలిపారు. దీంతోపాటు ఐసీఐసీఐ క్రెడిట్, డెబిట్ కార్డుతో కొనుగోళ్లు జరిపిన వారికి 10 శాతం వరకు మినహాయింపు పొందవచ్చును కూడా. సంవత్సరంలో అతిపెద్ద సేల్‌కు శ్రీకారంచుట్టినట్టు, ఇటీవల కొత్తగా 500 బ్రాండ్స్‌ను చేరినట్లు తెలిపారు.



# మెడ్‌ట్రానిక్ అతిపెద్ద పరిశోధన కేంద్రం

## 2.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 29: ఐర్లాండ్‌కు చెందిన మెడికల్ టెక్నాలజీ సేవల సంస్థ మెడ్‌ట్రానిక్..హైదరాబాద్‌లో తాజాగా ఇంజినీరింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను నెలకొల్పింది. 2.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం ప్రారంభించారు. అమెరికా బయట సంస్థకు ఇదే అతిపెద్ద రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) సెంటర్ కావడం విశేషం. ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్, సీఈవో జియోఫ్ మార్థా మాట్లాడుతూ..వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగానే ఇక్కడ ఆర్ అండ్ డీ సెంటర్‌ను నెలకొల్పినట్లు చెప్పారు. వచ్చే ఐదేండ్లలో రూ.3 వేల కోట్లు( 350 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టనున్నట్లు ఇటీవల ప్రకటించిన సంస్థ..దీంట్లో భాగంగానే ఆర్ అండ్ డీని మరింత విస్తరించింది. అలాగే ఉద్యోగుల సంఖ్యను 1,500కి పెంచుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ ఉత్పత్తుల అభివృద్ధిలో తమ ఆర్‌అండ్‌టీ టీం కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రాంతీయ ఇన్నోవేషన్ ఎకోసిస్టాన్ని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. అంతర్జాతీయంగా రోగులకు మెరుగైన సేవలు నేరుగా అందించడానికి వీలు పడనున్నదని, హెల్త్‌కేర్ టెక్నాలజీ రంగంలో మరో ముందడుగు పడినట్లు అవుతున్నదన్నారు. గ్లోబల్ హెల్త్‌కేర్ దిగ్గజమైన ఎంఈఐసీ..2011లో హైదరాబాద్‌లో అడుగుపెట్టింది.

# నేరేడు గోమ్ము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా కొండ్ర శ్రీశైలంయాదవ్

## దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి పిఎసిఎస్ చైర్మన్ మండలంలో బాలయ్య పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం



నేరేడు గోమ్ము ఫిబ్రవరి 29 వార్త మిర్రర్ : ఉమ్మడి చందంపేట మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముక్కమాల బాలయ్య ఈనెల 7వ తేదీన 8 మంది సహకార సంఘం డైరెక్టర్లు తమ సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాన పత్రాన్ని జిల్లా డిసిఓ కిరణ్ కు ఫిబ్రవరి 7వ తేదీన అందజేశారు. సహకార సంఘం డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం మేరకు ఉమ్మడి చందంపేట మండలం పోలేపల్లి స్టేజీ నేరేడు గోమ్ము పిఎసిఎస్ కార్యాలయంలో గురువారం నాడు జిల్లా అధికారి డి సి ఓ కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నేరడు గోమ్ము సహకార సంఘం డైరెక్టర్లు మొత్తంగా 13 మంది ఉండగా వారిలో ప్రస్తుతం చైర్మన్ గా ఉన్న బాలయ్య పై ఎనిమిది మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం పెట్టగా, ఆ చైర్మన్ పదవికి పోటీలో ఉన్న కొండ్ర శ్రీశైలం యాదవ్ తో పాటు తొమ్మిది మంది డైరెక్టర్లు ఈ అవిశ్వాస తీర్మాన సమావేశానికి హాజరై కొండ్ర శ్రీశైలం యాదవ్ కు మద్దతు తెలుపడంతో ఈ అవిశ్వాసం నెగ్గింది. అనంతరం నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా కొండ శ్రీశైలం యాదవ్ ఒక్కరే నామినేషన్ వేయడంతో పాటు, సమావేశానికి హాజరైన 9 మంది డైరెక్టర్లు కొండ శ్రీశైలం యాదవ్ పేరును ప్రతిపాదించి మద్దతు తెలపడంతో నూతన చైర్మన్ గా కొండ శ్రీశైలం యాదవ్ ఎన్నికైనట్లు జిల్లా డి సి ఓ కిరణ్ ప్రకటించారు. నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ఎన్నికైన కొండ శ్రీశైలం యాదవ్ కు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవిశ్వాస తీర్మానంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఇక ధరల మోతే!

## రిలయన్స్-డిస్నీ విలీనంపై నిపుణుల మాట

## గుత్తాధిపత్యంతో టారిఫ్‌లు పెరుగుతాయన్న అంచనాలు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: భారతీయ మీడియా, వినోద రంగంపై రిలయన్స్–డిస్నీ విలీనం పెద్ద ఎత్తునే ప్రతికూల ప్రభావం చూపవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ వయకామ్18తో వాల్ట్ డిస్నీ దేశీయ మీడియా వ్యాపార కార్యకలాపాలు ఏకమవుతున్న విషయం తెలిసిందే. ఇదే జరిగితే దేశీయ మీడియా, వినోద రంగంలో గుత్తాధిపత్యం రాజ్యమేలుతుందని, ఫలితంగా సబ్‌స్క్రైబర్లకు ఇప్పటిదాకా అందుతున్న తక్కువ చార్జీల ప్రయోజనాలు క్రమేణా దూరం కాగలవని ఈ రంగ నిపుణులు అంటున్నారు. వ్యాపారులు సైతం తమ వాణిజ్య ప్రకటనల కోసం బేరాలాడే శక్తిని కోల్పోవచ్చని, దీనివల్ల ప్రకటనల వ్యయం పెరిగి వినియోగదారులపై ఆ భారం పడవచ్చని చెప్తున్నారు. రిలయన్స్–డిస్నీ దేశీయ మీడియా కార్యకలాపాల విలీనంతో రూ.70,000 కోట్ల కొత్త సంస్థ ఆవిర్భవించనున్నది. వచ్చే ఏడాది మార్చికల్లా కావాల్సిన అనుమతులు వస్తాయని అంచనా. ఇక ఇందులో ఓటీటీ మార్కెట్ బడా వేదికలైన జియో సినిమా, డిస్నీప్లస్‌హాట్‌స్టార్‌లతోపాటు స్టార్ గ్రూప్‌నకు చెందిన అన్ని చానళ్లు, టీవీ18 ఆధ్వర్యంలోని చానళ్లు ఉండనున్నాయి. మొత్తంగా 120 చానళ్లు, 2 ఓటీటీలు, రిలయన్స్, డిస్నీలకు చెందిన 2 ఫిల్మ్ స్టూడియోలు ఒకే సంస్థ పరిధిలోకి రానున్నాయి. దీంతో మార్కెట్‌లో పోటీ వాతావరణం తగ్గిపోతుందని, మెజారిటీ టెలివిజన్ చానళ్లు ఒక్కరివే అయితే వారు నిర్ణయించిన ధరలకే చానళ్లను సబ్‌స్క్రైబర్లు కొనుక్కోవాల్సి వస్తుందని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. వీటిల్లో యాడ్స్ ఇవ్వాలన్నా వ్యాపారులు ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి వస్తుందని, చివరకు ఇది ఆయా ఉత్పత్తుల ధరల పెరుగుదలకు దారి తీయవచ్చన్న ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో సన్, జీ, సోనీ ఇతర సంస్థల వాటా గణనీయంగా తగ్గుతుందని, ఇది పోటీ మార్కెట్ పరిస్థితులకు ఏమంత మంచిది కాదనీ అంటున్నారు.




# రూ.11 లక్షల కోట్లకు ద్రవ్యలోటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: ఈ ఆర్థిక సంవత్సరం జనవరి చివరినాటికి కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు రూ.11 లక్షల కోట్లకు చేరింది. సవరించిన వార్షిక బడ్జెట్లో పూర్తి సంవత్సరపు రూ.17.35 లక్షల కోట్ల (జీడీపీలో 5.8 శాతం) లక్ష్యంలో ఇది 63.6 శాతం. ప్రభుత్వానికి అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం మధ్య వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. గత 2022–23 ఆర్థిక సంవత్సరంలో జనవరిచివరికల్లా ఇది 67.8 శాతం ఉన్నది. గురువారం విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం 2024 జనవరి చివరినాటికి ప్రభుత్వపు మొత్తం వసూళ్లు రూ.22.52 కోట్లు. ఇందులో రూ.18.8 లక్షల కోట్ల పన్ను ఆదాయం, రూ.3.38 లక్షల కోట్ల పన్నుయేతర ఆదాయం, రూ.34,219 కోట్ల రుణేతర మూలధన వసూళ్లు ఉన్నాయి. మొత్తం వ్యయం రూ.33.54 కోట్లుకాగా, ఇందులో రూ.26.33 కోట్లు రెవిన్యూ అకౌంట్ ద్వారా, రూ.7.2 లక్షల కోట్లు క్యాపిటల్ అకౌంట్ ద్వారా వచ్చింది.

# భోరున ఏడ్చేసిన బాలీవుడ్ నటి

బాలీవుడ్ నటి నోరా ఫతేహి ఇటీవల ఓ ప్రమాదం నుంచి బయటపడింది. నటుడు విద్యుత్, నోరా జంటగా నటించిన 'క్రాక్' సినిమా షూటింగ్‌లో ఈ సంఘటన జరిగిందని ఆమె చెప్పుకొచ్చింది. ఓ యాక్షన్ సన్నివేశంలో రోప్ వల్ల ఆమెకు గాయాలయ్యాయి. 'అప్పుడేం జరిగిందో నాకు అర్థం కాలేదు. రోప్ గట్టిగా చుట్టుకుంది. బ్యాలెన్స్ కోల్పోయి నేను వెనక్కి పడిపోయాను. రోలర్ బ్లేడ్స్ ముందుకు కదలడం వల్ల గాయం పెద్దదే అయింది. ఆ క్షణం ఏమైపోతుందో అని భయపడ్డా' అని ఆనాటి సంగతిని పంచుకుంది నోరా. 'ప్రమాదం తర్వాత షూటింగ్ స్పాట్‌లో గంభీరంగా ఉండటానికి ప్రయత్నించా. కాసేపటికి చిన్నపిల్లలా భోరున ఏడ్చేశా' అని గుర్తు చేసుకుంది. ఆదిత్య దత్ దర్శకత్వంలోని 'క్రాక్' ఈనెల 23న విడుదల నుంది.



# పెను ప్రమాదం నుంచి బయపడ్డ నేషనల్‌క్రష్

' ఈ రోజు మేం మృత్యువు నుంచి తప్పించుకున్నాం' అంటూ హీరోయిన్ శ్రద్ధాదాస్‌తో కలిసి దిగిన ఓ ఫొటోను తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది నేషనల్ క్రష్ రష్మిక. ఈ పోస్ట్ చూసిన ఆమె అభిమానులందరూ కంగారు పడిపోయారు. ఇక అసలు విషయంలోకి వెళ్తే.. ఇటీవల ముంబయ్ నుంచి హైదరాబాద్ విమానం ప్రయాణం చేసింది ఈ అందాలభామ. ఈ ప్రయాణంలోనే పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. ముంబయి నుంచి టేకాఫ్ అయిన 30 నిమిషాలకే రష్మిక ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో పైలెట్ చాకచక్యంగా విమానాన్ని ముంబయ్‌లోనే అత్యవసర ల్యాండింగ్ చేశాడు. దీంతో ప్రయాణంలోని వారంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ విమానంలో రష్మికతోపాటు మరో కథానాయిక శ్రద్ధాదాస్ కూడా ప్రయాణిస్తుండటం విశేషం. ఈ భయానక అనుభవాన్ని తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది రష్మిక. ఇక రష్మిక కెరీర్ విషయానికొస్తే.. ఇటు టాలీవుడ్, అటు బాలీవుడ్ సినిమాలతో ఆమె బిజీబిజీ. 'పుష్ప2', రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, చావా ప్రస్తుతం ఆమె చేతిలోవున్న సినిమాలు.



# మాఫియాను చెండాడే

అటు రాజకీయాలు.. ఇటు సినిమాలు.. జోడు ఎడ్ల సవారీ చేస్తున్నారు పవన్‌కల్యాణ్. సుజిత్ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న 'ఓజీ' చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదల కానుంది. ఈ సినిమా కథ విషయంలో ఆసక్తికరమైన అప్‌డేట్ ఒకటి సోషల్ మీడియాలో వినిపిస్తున్నది. ఇందులో పవన్ మాఫియా డాన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. కథ రీత్యా భయంకరమైన మాఫియా డాన్ అయిన పవన్‌కల్యాణ్, కొన్ని కారణాలవల్ల పదేళ్లపాటు మాఫియాకు దూరంగా ఉంటాడట. అనూహ్యంగా పదేళ్ల విరామం తర్వాత మళ్లీ మాఫియాపై విరుచుకు పడి, శత్రుమూక అంతు చూస్తాడట. ఇదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని టాక్ నడుస్తున్నది. మరి అందులో నిజం ఎంతుందో తెలియాలంటే సెప్టెంబర్ దాకా ఆగాల్సిందే. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రకాశ్‌రాజ్, అర్జున్ దాస్, షాన్ కక్కర్, హరీశ్ ఉత్తమన్, అభిమన్యుసింగ్, అజయ్‌ఘోష్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య నిర్మిస్తున్న విషయం తెలిసిందే.




# మహాశివరాత్రికి భీమా

గోపీచంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భీమా'. ఏ.హర్ష దర్శకత్వంలో శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా శివరాత్రి కానుకగా మార్చి 8 న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా శనివారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో గోపీచంద్ పర్‌ఫార్మెన్స్ మరో స్థాయిలో ఉంటుంది. యాక్షన్ ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయి. అత్యుత్తమ సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: స్వామి జె గౌడ, సంగీతం: రవి బస్రూర్, సంభాషణలు: అజ్జు మహంకాళి, దర్శకత్వం: ఏ. హర్ష.



# ఇవన్నీ నా వల్ల అవుతాయా?.. హీరో విశ్వక్‌సేన్



మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న అఘోరాగా విశ్వక్‌సేన్ నటించిన చిత్రం 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకుడు. కార్తీక్ శబరీశ్ నిర్మాత. మార్చి 8న విడుదల కానున్న ఈ చిత్రం ప్రచారంలో భాగంగా శనివారం టీజర్‌ని విడుదల చేశారు. ప్రధాన పాత్రలను పరిచయం చేస్తూ ఈ టీజర్ సాగింది. ఇందులో విశ్వక్‌సేన్ పాత్ర అనుభవిస్తున్న సమస్యకు పరిష్కారాన్ని చెప్పే వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. ఎం.జి.అభినయ, చాందినిచౌదరి.. ఇంకా ఇతర పాత్రలతోపాటు చివరిగా శంకర్ అనే అఘోరాగా విశ్వక్ పరిచయం అయ్యాడు. 'ఇవన్నీ దాటుకొని నా వల్ల అవుతుందంటారా?' అని విశ్వక్ చెప్పడం, చివరకు విశ్వక్, చాందిని హిమాలయ పర్వతాలపై ట్రెక్కింగ్ ఇవన్నీ టీజర్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ నెల 29న థియేట్రికల్ ట్రైలర్ విడుదల కానుంది. హారిక పెడాడ, మహ్మద్ సమద్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి కెమెరా: విశ్వనాథరెడ్డి, రాంపీ నందిగాం, సంగీతం: నరేశ్ కుమారన్.



# థ్రిల్లింగ్ అంశాలతో ఫియర్

వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న థ్రిల్లర్ చిత్రం 'ఫియర్'. హరిత గోగినేని దర్శకత్వంలో ఏఆర్ అభి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. షూటింగ్ ప్రారంభించుకుని సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేశామని, డైరెక్టర్‌గా తొలి సినిమా అయినా క్లారిటీగా హరిత ఈ చిత్రాన్ని తెరకెక్కించారని, వేదికతోపాటు మిగతా ఆర్టిస్టులందరూ సహకరించడం వల్లే ఇంత త్వరగా సినిమా పూర్తి చేయగలిగామని, నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా త్వరలోనే పూర్తి చేసి థియేటర్లలో సినిమాను విడుదల చేస్తామని నిర్మాత తెలిపారు. అరవింద్‌కృష్ణ, జె.పి, పవిత్రలోకేశ్, అనీష్ కురువిల్ల, సాయాజి షిండే, సత్యకృష్ణ, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఐ ఆంద్రూ, సంగీతం: అనూప్ రూబెన్స్, సహనిర్మాతలు: సుజాతరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, నిర్మాణం: దత్తాత్రేయ మీడియా.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038